శ్రీముఖలింగంలో ప్రపంచక పర్యాటక దినోత్సవం

విశాలాంధ్ర–జలుమూరు: ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం జలుమూరు మండలం శ్రీముఖలింగం గ్రామంలో శనివారం ఘనంగా పర్యాటక దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంతో చరిత్ర కలిగిన ఈ ఆలయ నిర్మాణాలు చరిత్రను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జలుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ తర్ర బలరాం, స్థానిక సర్పంచ్ టీ సతీష్ మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు, పంచాయతీ విస్తరణ అధికారి పి ఉమామహేశ్వరరావు, పలు అధికారులు స్థానికులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు వైద్య సేవలు

విశాలాంధ్ర–సోంపేట: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వారోత్సవాల్లో భాగంగా శనివారం సోంపేట పట్టణంలోని గాంధీనగర్‌లో బిజెపి జిల్లా కార్యదర్శి బీన వంశీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ఆ ప్రాంతంలో గల అనేక మంది పేదలకు వైద్య సేవలు కల్పించారు. ఈసీజీ, కంటి పరీక్షలు నిర్వహించారు. రోగు లకు జనరల్ చెకప్‌లు నిర్వహించారు. ఆ ప్రాంతానికి చెందిన 140 మంది శిబిరానికి హాజరు కాగా అవసరమైన రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో బిజెపి నేతలు తెరుకోట విజయ్‌కుమార్, కొంచాడ రవి, శేఖర్, పూనా ప్రసాద్, నాని, తెరుకోట రవి, తెప్పల కృష్ణారావు, టీడీపీ నేతలు చిత్రాడ శేఖర్, బీన ఆనంద్, దూసి మధు, చిత్రాడ శ్రీనివాస్, రెల్ల నారాయణ, నిట్ట గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన వాలీబాల్ పోటీలు

విశాలాంధ్ర–సోంపేట: ఈ మండలం చేపల గొల్లగండి గ్రామంలో దుర్గాదేవి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శనివారం నుంచి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్, ఇచ్ఛాపురం నియోజకవర్గం జనసేన ఇన్‌చార్జ్ దాసరి రాజు హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు కేవలం వినోదానికి మాత్రమే కాదని, మానసిక ఉల్లాసానికి, క్రమశిక్షణకు, సమైక్యతకు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. పోటీలు నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు.

పలాసపురంలో అభివృద్ధి జోరు

విశాలాంధ్ర–సోంపేట: ఈ మండలం పలాసపురం గ్రామపంచాయతీలో సర్పంచ్ తడక జోగారావు అభివృద్ధి జోరు సాగిస్తున్నారు. ఒకవైపు పంచాయ తీకి వచ్చిన నిధులు, మరోవైపు జెడ్పీటీసీ తడక యశోద ద్వారా వచ్చిన జిల్లా పరిషత్ నిధులతో ఆ పంచాయతీ గ్రామాల్లో అభివృద్ధి జోరు సాగిస్తు న్నారు. ముఖ్యంగా పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించారు. పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా వీధుల్లో గల మురికినీరు బయటకు ప్రవహించే విధంగా ఆయా వీధుల్లో కొత్తగా డ్రైనేజీల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. కొత్త డ్రైనేజీలపై కాంక్రీట్ ప్లేట్లు కూడా వేస్తూ బయటకు దుర్వాసన రాకుండా తగు చర్యలు తీసుకుంటున్నారు. నిరంతరం పారిశుధ్య పనులు జరిపించడం, నిర్మాణ పనులపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం పట్ల ఆ పంచాయతీ ప్రజలు సర్పంచ్ తడక జోగారావును ఎంతగానో అభినందించారు.

ఎంపీపీ దాసు పరామర్శ

విశాలాంధ్ర–సోంపేట: ఈ మండలం జింకిభద్ర గ్రామం లో వైసీపీ నేత పోకల ఢిల్లీరావు తల్లి మీనాక్షి, అలాగే వీరార్పు రాజు కుమారుడు జగదీష్ ఇటీవల మృతి చెందడంతో ఆ రెండు కుటుంబాలను ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, స్థానిక సర్పంచ్ తామాడ పద్మావతి శేఖర్‌తో కలిసి శనివారం పరామర్శించారు. జరిగిన సంఘటనలు గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఆయాకుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ సాహుకారి జాని, పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

ప్రతీ రైతుకు యూరియా అందజేస్తాం

విశాలాంధ్ర–కవిటి: మండలంలో యూరియా అవసరమైన ప్రతీ రైతుకు అందజేస్తామని పీఏసీఎస్ అధ్యక్షులు వై. బాసుదేవు ప్రధాన్ అన్నారు. ఈ మేరకు శనివారం కవిటి పీఏసీఎస్ వద్ద రైతులకు యూరియా పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి అవసరమైన యూరియా అన్ని రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉందని యూరియా కోసం ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. వ్యవసాయ అధికారులు సూచనల ప్రాప్తికి యూరియా వాడాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సీఈవో బి చిరంజీవి మాజీ జడ్పీటీసీ బి.రమేష్, కూటమి నాయకులు ప్రగడ మణిబాబు,వజ్జ రంగారావు, చక్రధర్, రాము, గిరిబాబు,రైతులు పాల్గొన్నారు.

శిలా శాసనాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి

- ప్రజా ప్రతినిధులు అధికారులు హామీ

విశాలాంధ్ర–పోలాకి: మండల పరిధిలో దీర్ఘాశి గ్రామంలో వెలసి ఉన్న 9 శతాబ్ది నాటి శిలా శాసన ప్రాంతాన్ని పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తామని అధికారులు ప్రజాప్రతినిధులు అన్నారు. శనివారం దుర్గాగిరి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో మండల ప్రత్యేక అధికారి జిల్లా వ్యవసాయ శాఖ ఏడి ఎల్ వెంకట మధు అధ్యక్షతన ప్రపంచ పర్యటన దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు స్థానిక బాపుజీ యువజన సంఘం సభ్యులు శిలాశాసనం వద్ద రక్షణ భవనం నిర్మించాలని సమీప చెరువును సుందరంగా తీర్చిదిద్దాలని చిన్నారుల కోసం మినీ పార్కు విద్యుత్ వెలుగులు నింపాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమావేశానికి వచ్చిన మండల పరిషత్ ప్రత్యేక అధికారికి వినతిపత్రం అందజేశారు. తొలుత దుర్గమ్మ చెరువు నుండి కాలనీ రహదారి వరకు విద్యుత్ బల్బులు వేసి వెలుగు నింపాలని సర్పంచ్ మెండ కృష్ణ సుమంగళి సభలో కోరారు. ముందుగా శిలా శాసనాన్ని దుర్గా ఆలయాన్ని ప్రజా ప్రతినిధులు అధికారులు సందర్శించారు. పర్యటన దినోత్సవం నాటికి శిలాశాసన ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని అధికారులు ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు బైరి భాస్కరరావు, మండల అధ్యక్షులు మిరియా పిల్లి వెంకటప్పలనాయుడు, ఈవోపీఆర్డి పద్మావతి, డీటీ దుర్గాప్రసాద్, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సవరణకు సహకరించాలి

- రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం కృష్ణమూర్తి

విశాలాంధ్ర–టెక్కలి: ఓటర్ల జాబితా సవరణకు ప్రతి రాజకీయ పార్టీలు సహకరించాలని ఆర్డీవో ఎం కృష్ణమూర్తి అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో శనివారం వివిధ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ జాబితా లో ఉన్న మార్పులు, చేర్పులు, తొలగింపులు, చిరునామాల మార్పులు చేసేందుకు సహకరించాలని, మృతి చెందిన వారిని గుర్తించి తొలగించాలని, 18 సంవత్సరాలు నిండిన యువకులు ఓటు హక్కును పొందేలా చూడాలని, ఒకే కుటుంబంలో ఉన్న వ్యక్తులు ఒకే పోలింగ్ బూతులలో ఓట్లు వేసేలా మార్పులు చేయాలని ఇలా వివిధ అంశాలపై రాజకీయ నాయకులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల మండల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రికి ఆక్సిజన్ సిలిండర్, బెర్త్ అందజేత

విశాలాంధ్ర–కవిటి: జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ లోళ్ల రాజేష్ జన్మదినం సందర్భంగా శనివారం కవిటి సామాజిక ఆసుపత్రిలో కిడ్నీ రోగులకు ఇబ్బంది లేకుండా ఒక ఆక్సిజన్ సిలిండర్,ఒక బెర్తు అందజేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరెంటెంట్ డాక్టర్ రాఘ్వీ ఆయన్ను అభినందించారు. వారి తండ్రి సమాజానికి చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చీకటి కృష్ణయ్య, బైపల్లి దాలయ్య మాస్టర్, కె.ప్రశాంత్, సోంపేట నాయకులు పి.రవీంద్ర వర్ధన్, జి.శంకర్, డి.ఉమాపతి, వెంకటు, శాంతా రావు, హరేకృష్ణ, డి.సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల విక్రయాలలో అక్రమాలు

- జేసీ వస్తున్నారు జాగ్రత్త
- ముందస్తు సమాచారంతో షాపులు మూసివేత

విశాలాంధ్ర–ఆమదాలవలస: ఎరువులు విక్రయాలలో అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయని దీంతో రైతులకు సకాలంలో ఎరువులు అందక ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉండగా ఎరువులు విక్రయాల్లో జరుగుతున్న అక్రమాలపై షాపు యజమాను లు మేల్కొనే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని తెలుస్తుంది. షాపు యజమానులు అక్రమాలు బయటపడతాయని ఉద్దేశంతో వ్యవసాయ అధికారి జాయింట్ కలెక్టర్ వస్తున్నారని ముందస్తు సమాచారం అందించడంతో కిసాన్ బెస్ట్ ఛాయిస్ షాపు తక్షణమే మూసివేశారు. అక్కడ ఉన్న రైతులు ఇబ్బందులు పడుతున్నప్పటికీ వారిని పట్టించుకోలేదు. ముందే తెలిసిన సమాచారంతో షాపు యజమానులు వ్యవ హరించడంతో రైతులకు సకాలంలో ఎరువులు అందక నల్ల బజారుకు తరలుతున్నాయి అనే ఆందోళనలో రైతన్నలు ఉన్నారు. పిడికెడు యూరియా కోసం రైతులు అల్లాడిపోతున్నారు. రేయింబ వళ్లు పొలం పనులు లో నిమగ్నమయ్యే అన్నదాత ఎరువుల కోసం ఈ యాడాది రోడ్డు ఎక్కాల్సిన దుస్థితి ఏర్పడింది. రైతు సేవ కేంద్రాల్లో ఎరువులు లభ్యత కాకపోవటంతో వ్యవసాయ అధికారుల చుట్టూ అహర్నిశలు ప్రదక్షిణలు చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. వ్యవసాయ అధికారి నియంతృత్వ పోకడలు కారణంగానే ఎరువులు చీకటి మార్కెట్లో చిక్కుకున్నా యని తెలుస్తుంది. కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు మార్క్ ఫెడ్ కు అందించే 50శాతం ఎరు వులు నేరుగా గ్రామ, వార్డు రైతు సేవా కేంద్రాలకు అందించా ల్సి ఉన్నప్పటికీ వ్యాపారుల ద్వారా వ్యవసాయ అధికారులు స్లిప్పులు అందించి వా రి ఇష్ట రాజ్యానికి అమ్ముకునే విధం గా వ్యవహరిస్తున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారు. అందిం చిన స్లిప్పులలో కూడా క్షేత్రస్థాయి అ ధికారు చేతివాటం ప్రదర్శిస్తున్నా ర ని విమర్శలు ఉన్నాయి. తమ అన్యా యులకు సంత కాలు లేని స్లి ప్పు లు అందించి ముం దుగా ఎరు వులను వ్యాపారి వద్ద నుంచి తర లించకు పోతు న్నా రు అనే వాదన వినిపిస్తుంది. కే బి సి ఎరువులు వ్యక్తీ కేంద్ర ఒక అడుగు ముందుకు వేసి ఒక్కో స్లిప్పు పైన 15, 20 యూరియా కట్టలు వారికి అందించిన దాఖలాలు లేకపోలేదు.

కేసీబీగోదాన్‌లో కూర్చున్న అగ్రికల్చరల్ జేడీ

వ్యవసాయకార్యాలయంలో స్లిప్పులను సర్దుకుంటున్న దృశ్యం

జెసి వస్తున్నారు జాగ్రత్త...

ఎరువులు అందక రైతులు ఆందోళనలు చెందుతున్న నేప థ్యంలో అధికారులు పరివేక్షణ మొదలుపెట్టారు. వ్యవసాయ అధికారి ఇచ్చిన చీటీలు మేరకు షాపు యజమానులు ఆధార్ నమోదు తో డబ్బులు తీసుకుని ఎరువులు కోసం గొడాముల కి పంపిస్తున్నారు. గోదాముల్లో నిల్వలు ఉండడంతో పలువు రు రైతులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో గురువారం జాయింట్ కలెక్టర్ వస్తున్నట్లు సమాచారం తెలు సుకున్న వ్యవసాయ అధికారి జె సి వస్తున్నారు జాగ్రత్త అన్న సమాచారాన్ని షాపు యజమానులకు ముందస్తుగా అందిం చడంతో అక్కడ రైతులు ఉన్నప్పటికీ ఎటువంటి పత్రాలు లేకపోవడంతో కెబీసీ కిసాన్ బెస్ట్ ఛాయిస్ షాపు యజమాని తక్షణమే మూసివేసి పరారయ్యారు. ఇటీవల వ్యవసాయ శాఖ జెడి పరిశీల నకు వచ్చినప్పటికీ ఆయనను గోదాంలో కూర్చోబెట్టే వ్యవహారం నడిపించిన ఘనులు ఇక్కడ అధి కారి, వ్యాపారులు. పత్రాలు అన్నీ లేవని గతంలో పత్రికల్లో వచ్చిన కథనాలు మేరకు వ్యవసాయ అధికారి నోటీస్ అందించినప్పటికీ నేటికీ సమాధానం ఇవ్వ నప్పటి కనీస చర్యలు చేపట్టడం లేదంటే వారి మధ్య బంధం ఏ మేరకు ఉందో అవగతమవుతుంది.కెబిసి విక్రయ కేంద్రం చీటీ వల్ల రైతుల వద్ద అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసి కెసిఆర్ గోదాముకు రైతులను పంపిస్తున్న విషయాన్ని గ్రహించిన వ్యవసాయ అధికారి ఆ యజమానికి ఫోన్ ద్వారా జెసి వస్తున్నా రు జాగ్రత్తని సందేశాన్ని అందించడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటి అని పలు ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ ఉన్నతా ధికారులు చర్యలు చేపట్టి రైతులకు సకాలంలో ఎరువులు అందే విధంగా చూడాలని పలువురు కోరుతున్నారు.

ఉన్నతాధికారుల రాక గమనించి మూసివేసిన కేబీసీ షాప్

కనెక్టివిటీ తోనే అభివృద్ధి

శ్రీకాకుళం నుంచి రైలు నడవాలన్నదే ఆలోచన

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

విశాలాంధ్ర–ఆమదాలవలస: ప్రధాని మోదీ వర్చువల్ గా ప్రారంభించిన బెర్హంపూర్ – సూర త్ (ఉద్నా) అమృత్ భారత్ రైలు ను శనివారం నాడు శ్రీకాకు ళం రోడ్ రైల్వే స్టేషన్ లో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు జెండా ఊపి ప్రారంభించా రు. ఆమదాలవలస రైల్వే స్టేషన్ కు చేరుకున్న కేంద్ర మంత్రికి రైల్వే డి.ఆర్.ఏం లలిత్ మోహ్రా, రైల్వే అధికారులు, స్థానిక కూటమి నాయకులు స్వాగతం పలికారు. అక్కడి నుండి ప్లాట్ఫామ్ పై ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు. రైల్వే వ్యవస్థ సాధించిన అభివృద్ధిని డీ.ఆర్.ఏం, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వేదిక పై నుండి వివరించారు. అనంతరం మాట్లాడిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తాను నిన్నటి రోజున ప్రపంచానికి మరో వైపు ఉన్నానని ఈ అమృత్ భారత్ రైలు ప్రారంభో త్సవ కార్యక్రమ ప్రాధాన్యత తెలిసి హుటాహుటిన బయలు దేరి ఇక్కడి కార్యక్రమంలో హాజరయ్యారని రామ్మోహన్ నాయుడు అన్నారు. ఇదే రోజున ఓ ప్రతిష్ఠాత్మక సభలో పాల్గొనే అవకాశం, కేరళలో మరో ఆహ్వానం ఉన్నా ఆమదాలవ లస పై ఉన్న ఇష్టంతో ఇక్కడ హాజరయ్యానని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. అభివృద్ధి జరగాలంటే ఆ ప్రాంతానికి కనెక్టివిటీ విశేషంగా ఉండాలని రైలు, రోడ్డు, జల రవాణా సదుపాయం ఉన్న ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతూ ఉన్నాయని అన్నారు. అతి త్వరలో శ్రీకాకుళం కూడా ఆ కోవలోకే చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అమృత్ భారత్ రైలు.. దేశ రైల్వే రూపురేఖలు మార్చిందని రామ్మోహన్ నాయుడు.. శ్రీకాకుళం, పలాస లో రెండు హాల్ట్ లు ఇచ్చినట్టు తెలిపారు. ఇందుకు ప్రత్యేకంగా ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపారు. గతంలో వందే భారత్ కూడా మూ డు స్టాపులతో జిల్లాకు విశేషంగా ఉపయోగపడింది అని గుర్తు చేశారు. వందే భారత్ ప్రారంభించిన రోజునే జిల్లాకు అమృత్ భారత్ పై హామీ లభించిందని అన్నారు. విమానాల్లో ఉండే సదుపాయాలు అమృత్ భారత్ రైళ్లలో ఉన్నాయని స్పష్టం చేశారు. బెర్హంపూర్, ఉద్నా అమృత్ భారత్ ద్వారా శ్రీకాకుళం లో రైతులకు, వ్యాపారస్థులకు, మహిళలకు విశేషంగా ఉప యోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రైలు కీలక నగరాలను కలుపుతూ వెళ్లడం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. ఈ పదేళ్లలో జిల్లాలోని పదిహేడు రైల్వే స్టేషన్ లలో విశేషమైన అభివృద్ధి సాధించామని, శ్రీకాకుళం రోడ్ రైల్వే స్టేషన్ కూడా వృద్ధిలోకి తీసుకొచ్చామని అన్నారు. స్టేషన్లో. ప్లాట్ ఫామ్ సమస్యను కూడా పరిష్కరించామని అన్నా రు. అమృత్ భారత్ రైల్వే స్టేషన్ల లిస్టులో శ్రీకాకుళం కూడా ఉండటం.. ఈ స్టేషన్ కూడా త్వరలో కొత్త రూపు సంతరించు కుంటుందని అన్నారు. ఇంకోవైపు ఆమదాలవలస అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే రవన్న విశేషంగా కృషి చేస్తున్నారని సంబోధించిన రామ్మోహన్ నాయుడు.. ఆమదాలవలస అభివృద్ధి ఆలోచనలను వివరించారు. చింతాడ నుండి ఆమ దాలవలస కి కలిపే విధంగా వంద అడుగుల రహదారి ని నిర్మిస్తున్నామని స్పష్టం చేశారు. డైనమిక్ లీడర్ ఆమదా లవలస ఆముదాలవలస లో ఉన్నారని.. అవగాహనతో, మంచి ఆలోచనతో ఉన్న లీడర్ కూన రవికుమార్ అని స్పష్టం చేశారు.

శ్రీకాకుళం నుంచి రైలు నడవాలన్నదే నా ఆలోచన...

రైల్వే బోర్డు పై జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలపై నిరంతరం ఒత్తిడి తీసుకువస్తూనే ఉన్నామని, శ్రీకాకుళం నుండి రెండు రైళ్లు బయల్దేరే విధంగా ప్రణాళికలు రచిస్తూ ఉన్నామని అని రామ్మోహన్ నాయుడు అన్నారు. ఇక్కడి నుండి హైదరాబా ద్, తిరుపతి నగరాలను కలిపే విధంగా రైళ్లు తీసుకురావాలని నా ఆలోచన అని రామ్మోహన్ నాయుడు తెలిపారు. చేసి తీరు తామన్న ధీమాను వ్యక్తం చేశారు. జిల్లాలో నౌపాడ, పలాస, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం రోడ్ స్టేషన్ లను అమృత్ భారత్ పథకం క్రిందికి తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.

రైల్వే లాగే విమానాల్లో రద్దీ పెంచుతాం...

దేశంలో రైల్వే, విమానాయన రంగాలు పోటీ పడి అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాయని తెలిపిన రామ్మోహన్ నాయు డు విమానాల్లో ఉండే వసతులు రైళ్లలో వస్తూ ఉంటే.. రైళ్లు ఎక్కేంతగా ప్రజలు విమానాలు ఎక్కేలా రద్దీ కోసం తాను ప్రయత్నిస్తూ ఉన్నానని అన్నారు. ఇంతటి వృద్ధికి ప్రధాని మోదీ కారణం అని, ప్రపంచంలో నాలుగవ ఆర్థిక శక్తిగా ఎదగడంలో మోదీ పాత్ర కీలకమైనది అని అన్నారు. ఈ పదకొండేళ్ల లో కీలక సంస్కరణలతో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు.

జీఎస్టీ2.0 ద్వారా ఆర్థిక పరిపుష్టి...

సబ్బుల నుండి కార్ల వరకు జీఎస్టీ 2.0 ద్వారా ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతోందని అన్నారు. మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో డబుల్ ఇంజన్ సర్కార్ అభివృద్ధి వైపు తీసుకువెళ్తున్నారని, వారి కృషికి కృతజ్ఞతలు తెలిపారు. అమృత్ భారత్ రైలు అందరూ ప్రమోట్ చెయ్యాలని పిలుపునిచ్చారు.అనంతరం అమృత్ భారత్ రైలును బోగీల్లో ఎక్కి పరిశీలించారు. రైలులో ప్రయాణిస్తున్న విద్యార్థులతో ముచ్చ టించారు. రైలు ప్రత్యేకతలు అడిగి తెలుసుకున్నారు. ఈ కా ర్యక్రమం లో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఆర్డిఓ సాయి ప్రత్యూష, రైల్వే డిఆర్ఎం, లలిత్ మోహ్రా, డీసీఎం పూజ సింగ్, దీప్తానషు శర్మ, ఏఈఎన్సీఎస్ మూర్తి, డి ఈ ఈ అశోక్ కుమార్, ఏ పీ ఓ డివి అప్పారావు, సీసీఐ గణేష్ తాప్త, ఆర్.డి.ఓ సాయి ప్రత్యూష, డిసిసిబి అధ్యక్షులు శివ్వల సూర్యనారాయణ, జనసేన ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొ న్నారు.

సూపర్ జీఎస్టీ సేవింగ్స్ పై గ్రామాల్లో అవగాహన

ఐటీడీఏ వెలుగు ఏపిఎం పైడి కూర్మారావు

విశాలాంధ్ర–మందస: సూపర్ జిఎస్టి, సేవింగ్ లపై గ్రామాల్లో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మా గౌరవ ప్రాజెక్టు డైరెక్టర్ సూచనల మేరకు గ్రామ గ్రామాన సూపర్ జి.ఎస్.టి. సూపర్ సేవింగ్స్ పై మహిళా సంఘాలకు సిబ్బంది ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు వెలుగు ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. శనివారం మందస మండల పరిధిలోగల జిల్లుండ పంచాయతీ స్వయం శక్తి సంఘాల పుస్తక నిర్వహణను పరిశీలిస్తూ ,కమ్యూనిటీ హాల్ వద్ద ఏర్పాటు చేసిన గ్రామ సంఘం సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జి.ఎస్.టి. (వస్తు సేవలపై పన్నులు) స్లాబ్ రెట్లును తగ్గించడం ద్వారా అధిక ధరలు తగ్గి పేద,మధ్య తరగతి వర్గాలకు నిత్యావసర,గృహ అవసర వస్తువులు అందుబాటులో ఉంటాయని అన్నారు.పన్నులు తగ్గడం వల్ల సాధారణ ప్రజానీకానికి కొనుగోలు శక్తి పెరుగుతుందని వివరించారు. రైతులు ఉపయోగిస్తున్న ట్రాక్టర్లు, మధ్య తరగతి వారు ఉపయోగిస్తున్న మోటారు వాహనాలు, ఎయిర్ కండీషనర్.. కూలర్ మరియు ప్రతి ఇంటిలో వినోదానికి ఉపయోగిస్తున్న టెలివిజన్లు, అందరికీ అత్యవసరం నిత్యవసరం అయిన మొబైల్ ఫోన్లు, తదితర అన్ని వస్తు సేవలపై ప్రభుత్వం పన్ను తగ్గించడం వల్ల ఇంతకు ముందు కంటే తక్కువ ధరలకు లభ్యమవుతున్నట్లు వివరించారు. కిరాణా ఫ్యాన్సీ వస్తువులు, రోగులకు నిత్యము అవసరమైన మందులు, దుస్తులు, పాదరక్షలు, స్టేషనరీ మొదలగు అన్ని రకాల వస్తువులపై దరలు తగ్గడం వల్ల పేద, మధ్య తరగతి కుటుంబాలకు నెలవారి ఖర్చులలో మిగులు కనిపించి సేవింగ్స్ గా ఉపయోగ పడుతున్నట్లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వి.వో.ఏ. కేశమ్మ , గ్రామ సంఘం అధ్యక్షురాలు శ్రీదేవి, క్లస్టర్ కోఆర్డినేటర్లు మీనాక్షి, బాలకృష్ణ తో పాటు స్వయం శక్తి సంఘాల లీడర్లు సభ్యులు పాల్గొన్నారు.

ఫైర్ ఎస్ఐగా 'సనపల' బాధ్యతలు స్వీకారం

విశాలాంధ్ర–ఆమదాలవలస: ఆమదాలవలస అగ్ని మాపక కేంద్రం అధికారిగా సనపల శ్రీనివాసరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇప్పటివరకు కొత్తూరు అగ్నిమాపక కేంద్రంలో డ్రైవరు ఆప రేటర్గా విధులు నిర్వహించేవారు. పదోన్నతిపై ఆముదాల వలస అగ్నిమాపక అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణపై అవగాహన కల్పిస్తానని తెలిపారు. అలాగే ప్రమాదాల సంభ వించే సమయంలో వ్యవహరించాల్సిన నియమ నిబంధన లను ప్రజలకు వివరించి చైతన్య వరుస్తానని తెలిపారు. బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావును సిబ్బంది అభి నందించారు.

తిరుమలలో నేడే నారాయణవలసకు చెందిన తప్పిటగుళ్ళు ప్రదర్శన

విశాలాంధ్ర-నరసన్నపేట: మండలంలోని కరగాం పంచాయితీ నారాయణవలస గ్రామానికి చెందిన శ్రీ వేంకటరమణ తప్పిటగుళ్ళు బృందం ఈనెల 28వ తేదీన తిరుమలలో ప్రదర్శన చేయనున్నారు. విజయదశమి సందర్భంగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలులో నిర్వహిస్తున్న శ్రీవారి గరుడ వాహన సేవలో భాగంగా మాఢ వీధుల్లో తప్పిటగుళ్ళు ప్రదర్శన నిర్వహిస్తారు. సత్యవరం నీటి సంఘం అధ్యక్షులు, నారాయణవలస గ్రామానికి చెందిన శిమ్మ లక్ష్మణరావు పర్యవేక్షణలో నిర్వహించే ఈ తప్పిటగుళ్ళు నృత్యం ఈనెల 29వ తేదీ సాయంత్రం 5గంటలకు శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్(ఎస్‌విబిసి)లో ప్రసారం అవుతుందని బృందం సభ్యులు తెలిపారు.

రజకులను ఎస్సీలో చేర్చాలి
ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని శ్రీకాకుళం జిల్లా రజక ఎస్సీ సాధన కమిటీ నాయకులు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం శ్రీకాకుళం జిల్లా కేంద్రం నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్‌లో జిల్లా నలుమూల గ్రామాల నుండి విచ్చేసిన రజక సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ సాధన కమిటీ జిల్లా నాయకులు చలపాక రమణ కొమ్మలపూడి శ్రీను నౌపాడ రామారావు అరసవల్లి సత్యనారాయణ, రామకృష్ణారావు లు మాట్లాడుతూ దేశంలో సుమారుగా 17 రాష్ట్రాలు నాలుగు కేంద్రపాలిత ప్రాంతాల్లో రజకులు ఎస్సీలు రిజర్వేషన్ పొందుతున్నారని గుర్తు చేశారు. రజకులకు రక్షణ లేకపోవడం వలన రాష్ట్రంలో ఉన్న రజకులపై నిరంతరం ఎక్కడో ఒకచోట దాడులు దౌర్జన్యాలు మానభంగాలు హత్యలు, గ్రామ బహిష్కరణలు జరుగుతున్నాయని తెలిపారు. దేశంలో ఉన్న ఒకే రజక సామాజిక వర్గానికి ఒకే రిజర్వేషన్ కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రజకులను ఎస్సీ లో చేర్చుతామని సార్వత్రిక ఎన్నికలలో రజకులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రజకుల్లో ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎంతో వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రజక రజక సంఘం ప్రతినిధులు గణేష్, సోపేటి రామారావు, ధర్మవరపు శంకర్, దామర్ సింగ్ మహాలక్ష్మి, రామారావు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బాలకృష్ణ తక్షణమే క్షమాపణ చెప్పాలి
వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావు

విశాలాంధ్ర-ఆమదాలవలస: కోట్లాది మంది ప్రజలకు మంచి చేసి ప్రజా సేవకునిగా ఆంధ్ర రాష్ట్ర రాజకీయ చరిత్రలోనే వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టి ఐదేళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి హిందూపురం ఎమ్మెల్యే, సినీనటుడు బాల కృష్ణ అసెంబ్లీ వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమని, దీనికి బాలకృష్ణ తక్షణమే క్షమాపణ చెప్పాలని వైసిపి జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావు డిమాండ్ చేశారు. అసెంబ్లీ సాక్షిగా బాలకృష్ణ చేసిన అనుచిత వాక్యాలను ఖండిస్తూ ఆమదాలవలస లో తన ఛాంబర్ వద్ద పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన చట్ట సభలను గౌరవించాల్సిన భాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పట్ల బాలకృష్ణ బాధ్యతా రాహిత్యంగా మాట్లాడటం సభను అగౌర వపరచడమే అని పేర్కొన్నారు. తప్పతాగి కళ్ళునెత్తికి బాల కృష్ణ అసెంబ్లీలో మాట్లాడారన్నా రు. చిరంజీవిని కామినేని శ్రీనివాస్ పొగిడితే బాలకృష్ణ ఉండలేక పోయాడని, సైకో బుద్ధు లు, సైకో ఆలోచనలు బాలకృష్ణవే అని ఆగ్రహం వ్యక్తం చేశా రు. సినీ నటులను తాడేపల్లికి పిలిచి జగన్ అవమానించాడని చెప్పడం అవాస్తవమన్నారు. సొంత అన్నలా చిరంజీవిని జగన్ చూసుకున్నారని చిరంజీవిని చూసి బాలకృష్ణ ఓర్వలే కపోతున్నారని తెలిపారు. వైఎస్ జగన్ సినీ ఇండస్ట్రీ పట్ల స్పందించిన తీరును స్వయాన చిరంజీవి లేఖ రూపంలో తెలిపారన్నారు. వైఎస్ జగన్, చిరంజీవి ఇద్దరూ ఎదట వ్యక్తులను గౌరవించే వారని, ఎవరికి తక్కువ చేసి మాట్లాడే స్వభావం వారికి లేదన్నారు. సభా పద్ధతులను ఉల్లంఘించి అనుచిత వాక్యలు చేసిన బాలకృష్ణ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఉద్దండపాలెంలో ఉచిత పశువైద్య శిబిరం

విశాలాంధ్ర సంతబొమ్మాలి. సంతబొమ్మాలి మండలం, పాలతలగాం పంచాయతీ ఉద్దండపాలెం గ్రామంలో శనివారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పశు వైద్య శాఖ అధికారి డాక్టర్ రాజ్ కిరణ్ మాట్లాడుతూ, నాలుగు నెలల నిండిన దూడలతోపాటు, ఆవులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పకుండా వేయాలని సూచించారు. దీనివలన ఆర్థికంగా నష్టపోకుండా ఉండవచ్చని తెలియజేశారు. గ్రామంలో గల 83 పశువులకు గాలి కుంటి వ్యాధి నివారణ టీకాలు వేశారు. కోటబొ మ్మాలి ఏఎంసి డైరెక్టర్ చింతాడ భీమారావు, వైద్య శాఖ సిబ్బంది జి.గిరి, రైతులు పాల్గొన్నారు.

నేడే వైసిపి డిజిటల్ బుక్ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-నరసన్నపేట: స్థానిక వైసిపి కార్యాలయంలో ఈ నెల 29వ తేదీ ఉదయం 10గంటలకు వైసిపి డిజిటల్ బుక్ పోస్టర్ ఆవిష్కరణ జరుగుతుందని పోలాకి జెడ్పీటిసి, డా.ధర్మాన కృష్ణ చైతన్య అన్నారు. శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంటూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వై.ఎస్.జగన్మోహ న్‌రెడ్డి, వైసిపి శ్రీకాకుళం జిల్లా అధ్య క్షులు, ధర్మాన కృష్ణదాస్ ఆదేశాలు మేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఎంపిపిలు, జెడ్పీటిసిలు, వైసిపి అనుబంధ విభాగ అధ్యక్షులు, మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు, పంచాయితీ సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డ్ మెంబర్లు తప్పకుండా హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

దుర్గమ్మను దర్శించుకున్న రాష్ట్ర వైఎస్ఆర్సిపి జాయింట్ సెక్రెటరీ

విశాలాంధ్ర సంతబొమ్మాలి. సంతబొమ్మాళి మండలం బోరుభద్ర గ్రామంలో దేవి నవరాత్రుల్లో భాగంగా ప్రతిష్టించిన దుర్గమ్మను, రాష్ట్ర వైఎస్ఆర్సిపి జాయింట్ సెక్రెటరీ కెళ్ళి జగన్నాయకులు (గోవిందరావు) శనివారం దర్శించుకుని పూజలు నిర్వహించారు. భవానీ భక్తులు తో కొంత సేపు మాట్లాడుతూ భవానీ మలాధారణ విశేషాలను స్థానిక గురు భవాని కొత్తూరు సత్యము ను అడిగి తెలుసుకున్నారు.34 మంది భవాని మాలలు ధరించి 11 రోజులపాటు విశేష పూజలు జరుపుతామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మెరుగు రాజేశ్వరిఅప్పారావు, ఎంపిటిసి ప్రతినిధి అప్పలనాయుడు, వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు బుసకల సీతారాం, ముద్దపు ఆనందరావు, దేవాది అప్పారావు, చలపతిరావు, మోహనరావు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆధునిక విధానంలో వ్యవసాయం సాగు చేయండి
వ్యవసాయ సహాయ సంచాలకులు రామారావు

విశాలాంధ్ర-మెలియాపుట్టి: నేటి సమాజంలో వ్యవసాయ అధికారుల, సిబ్బంది సూచనలు సలహాలతో శాస్త్ర సాంకేతిక విధానాలు అవలంబిస్తు నూతన వ్యవసాయ సాగు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలాస వ్యవసాయ సహాయ సంచాలకులు మండేలా రామారావు అన్నారు. వ్యవసాయ అధికారి దానకర్ణుడు నేతృత్వంలో మెలియాపుట్టి మండలంలో గలకొసమాల గ్రామంలో గ్యాప్ సర్టిఫికేషన్ పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పొలంబడి కార్యక్రమంలో రైతులకు శాస్త్ర, సాంకేతికతో పాటు ఎరువుల యాజమాన్యం, సేంద్రియ ఎరువులు, పురుగు మందుల వినియోగం, స్వల్పకాలిక దీర్ఘకాలిక ప్రయోజనాలు తదితర వాటిపై క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించారు. సేంద్రీయ పద్ధతి ద్వారా ద్రవ జీవామృతాల తయారి పొలంలో వాడుకునే విధానం గురించి అవగాహన కల్పించడం కల్పించారు. పొలంబడి కార్యక్రమంలో 30 మంది రైతులు 25 ఎకరాలు ఎంపిక చేయడం జరిగిందని, 14 వారాలు పాటు జరిగే ఈ పొలంబడి కార్యక్రమంలో రైతులకు అవగాహన కల్పిస్తూ, పంట కోత సమయంలో వారి వద్ద నున్న ధాన్యము శాంపుల్ స్వీకరించి టెస్టింగ్ కి పంపించి పురుగు మందుల అవశేషాలు పరీక్ష జరిపి రైతులకు సర్టిఫికేషన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే ఉద్దానం ఎఫ్ పి ఓ ద్వారా ధాన్యం కొనుగోలు చేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి ఎస్. దానకర్ణుడు, గ్రామ వ్యవసా య సహాయకులు క్రాంతి, ఉద్దానం ఎఫ్పి ఓ సీఈవో భాగ్యలక్ష్మి, ప్రకృతి వ్యవసాయం క్లస్టర్ ఇన్చార్జి జయలక్ష్మి మరియు రైతులు తదితరులు ఉన్నారు.

ఐతమ్‌లో వైభవంగా దసరా సంబరాలు

విశాలాంధ్ర-టెక్కలి: మండలం లోని స్థానిక ఐతమ్ కళాశాలలో దసరా సంబరా లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణంలో సందడి నెలకొంది. విద్యార్థులు విభిన్న సాంస్కృతిక ప్రదర్శనలతో ప్రేక్షకు లను అలరించారు. ముఖ్యంగా మాతృశక్తి రూపాలు, మహిషాసుర మర్ధిని, సత్యం %-% అసత్యంపై విజయం వంటి ఇతివృత్తాలతో ప్రదర్శించిన నాటికలు అందరినీ ఆకట్టుకున్నాయి. అదేవిధంగా ఉగ్రవాద నిర్మూలన, సైనికుల త్యాగం, దేశభక్తి అంశాలను ప్రతిబింబించే ప్రదర్శనలు హృదయాలను హత్తుకు న్నాయి. అనంతరం డైరెక్టర్ నాగేశ్వరావు మాట్లాడుతూ “ఇలాంటి పండగ సమ యా ల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో వారి సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు ధైర్యం, ఆత్మవిశ్వాసం, దేశభక్తిని పెంపొందిస్తాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎల్ఎల్. నాయుడు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎఎస్. శ్రీనివాసరావు మరియు అధ్యాపకులు విద్యార్థుల ప్రతిభను అభినందిం చారు. కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది

మత్తుతో జీవితాలు చిత్తు : జిల్లా ఎస్పీ మహేశ్వర రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: మత్తు పదార్థాలకు అలవాటు పడితే మానవ జీవితం చిత్తు అవుతుందని, మత్తుకు బానిస కాకుండా ప్రతీ ఒక్కరూ సత్ప్రవర్తనతో మెలగాలని జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఎస్పీ కార్యాలయంలో ఈ నెల 28 నుంచి అక్టోబర్ 4 వరకు అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) ఆధ్వర్యం లో నిర్వహించనున్న మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రజా చైతన్య వారోత్సవాల గోడ పత్రికను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సరదా తో మత్తుకు అలవాటు పడి ఎందరో జీవితాలు నాశనం చేసుకున్నారని అన్నారు. మత్తు పదార్థాలతో మానవ మనుగడకే ప్రమాదకరమని, మత్తు పదార్థాలకు దూరంగా ప్రతి పౌరుడు ఉండాలన్నారు. అఖిల భారత యువజన సమైక్య మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా చేస్తున్న ఈ వారోత్సవాలు అభినందనీయమన్నారు. జిల్లాలో మత్తు పదార్థాలు సరఫరా పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నామని, ఎన్నో కేసులు కూడా నమోదు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా యువత మత్తు జోలికి వెళ్లకుండా చదువుపై దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొత్స సంతోష్, కె. శ్రీనివాస్ లు మాట్లాడుతూ భగత్ సింగ్ స్ఫూర్తితో ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని. ప్రజలను, యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉండేందుకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.

తిలారుఆర్ఎస్ లో బ్రహ్మపూర్ ఎక్స్ప్రెస్ నిలుపుదల చేయాలి

విశాలాంధ్ర-జలుమూరు: మండలం తిలారు రైల్వే సషన్లో విశాఖపట్నం బ్రహ్మపురి ఎక్స్ప్రెస్ రైలు ను నిలుపుదల చేయాలని పలు గ్రామాల ప్రజలు ప్రయాణికులు పాలకులను కోరుతున్నారు. ఎంతో ఆదాయాన్ని ప్రభుత్వానికి అందించే ఈ రైల్వే స్టేషన్లో దశాబ్దాల కాలం క్రితం ఆగిన రైల్వే తప్ప ప్రత్యేక రైలు నిలుపుదల చేయడం లేదని విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. కేంద్ర రాష్ట్ర మంత్రులకు కూతవేటులో ఉన్న ఈ ప్రశ్నపై కింజరాపు కుటుంబీకులు అభివృద్ధి చేయాలని ప్రస్తుతం ఏవో రెండు రైళ్లు నిలుపుదల చేయాలని ఈ ప్రాంత ప్రయాణికులు కోరుతున్నారు. అనేక దఫాలుగా కేంద్ర విమానాయాశాఖ మంత్రిని ఈ ప్రాంత ప్రజలు స్వయంగా కలసి వినతి పత్రాలు అందజేశారు. తన కుటుంబీకులకు అతి చేరువుగా ఉన్న ఈ స్టేషన్ను అభివృద్ధి చేయాలని తన తండ్రి దివంగత కింజరాపు ఎర్రమనాయుడు ఇక్కడ నుండి ఉమ్మడి రాజధాని హైదరాబాదు వెళ్లేవారని వారి కుటుంబ సభ్యులు అనేకమంది ఇక్కడినుండే అనేక ప్రాంతాలకు పర్యటించే వారిని ఇప్పటికైనా రామ్మోహన్ నాయుడు పరిశీలించి రైలును నిలుపుదల చేయాలని కోరారు.

పారిశుధ్యం మెరుగుకు కృషి చేయాలి
జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ పృధ్విరాజ్ కుమార్

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో పారిశుధ్య మేరకు కృషి చేయాలని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ పృధ్విరాజ్ కుమార్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో పారిశుధ్యం పని తీరుపై పరిశీలించారు. పలాస చేరుకున్న జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ పృధ్విరాజ్ కుమార్ ను మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ పురపాలక సంఘంలోని మొగలిపాడు జంక్షన్, కాశీబుగ్గ సంత మైదానం, ఉదయపురం ఏకాంబరేశ్వర గుడి వీధి, కాశీబుగ్గ ఆంధ్ర బ్యాంకు రోడ్డు లలో పర్యటించి పారిశుధ్యం జరుగుతున్న తీరును సమగ్రంగా పరిశీలించి శానిటేషన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. నెలవారీ యాక్షన్ ప్లాన్ తయారుచేసుకొని పారిశుధ్యంను మెరుగుపరచవలసిందిగా సూచించారు. పురపాలక సంఘం సరిహద్దు గ్రామామైన ఉప్పరపేట లోను, కాశీబుగ్గ డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు. డంపింగ్ యార్డ్ లో పేరుకుపోయిన లెగసీ వేస్ట్ ను ఇన్స్పెక్ట్ చేసి సదరు లెగసీ వేస్ట్ అంత ఎక్కువగా ఎందుకు పేరుకు పోయిందీ ఆరా తీశారు. తదుపరి కాలువలలో పేరుకుపోయిన సిల్ట్ తీయించే పద్ధతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శానిటేషరీ ఇన్స్పెక్టర్లు మరియు పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యాటక అభివృద్ధికి పుష్కల అవకాశాలు

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: పర్యాటక రంగం అభివృద్ధికి తీరప్రాంతంలో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయనీ సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ పలాస నియోజకవర్గం అభివృద్ధి ప్రత్యేక అధికారి మధుసూదరావు అన్నారు. శనివారం అక్కుపల్లి శివసాగర్ బీచ్‌లో ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు సురాడ మోహనరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే గౌతు శిరీషా సూచనలతో ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజల తలసరి ఆదాయం పెంచేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నియోజకవర్గంలో లభించే జీడి పప్పు, మందస కోవా గురించి తెలియనివారు ఉండాలన్నారు. ఉద్దనాం జీడి పప్పుకు జాతీయస్థాయి గుర్తింపు లభించిన విషయం విదితమే అన్నారు. తీర ప్రాంతంలోని బీచ్‌లు అభివృద్ధికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి అన్నారు. వజ్రపుకొత్తూరు మండలంలో రూ. 30 కోట్లతో టూరిజమ్ ప్రాజెక్ట్ పనులు ప్రారంభమయ్యాయి అన్నారు. మన దగ్గర అందుబాటులో ఉన్న అవకాశాలను వనరులను భద్రతకు భరోసా ప్రచారం కల్పించడం ద్వారా పర్యాటకులను ఆకర్షించడం తద్వారా ఉపాధి, మార్కెటింగ్ అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పీరుకట్ల విఠల్ టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు సూరాడ మోహన్ రావు, ఎంపీడీవో రమేష్ నాయుడు, టిడిపి నాయకులు ఎ ఉమామహేశ్వర్ రావు, సప్ప నవీన్, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం డైరెక్టర్ రాపాక శాంతమూర్తి,కోనేరు ఆదినారాయణ, శ్రీ నీలకంటేశ్వర ఆలయ కమిటీ అధ్యక్షుడు నాగేశ్వరరావు, భావన దుర్యోధన రావు, అంబటి రామకృష్ణ, కదంబాల వెంకటరమణ పాల్గొన్నారు.

అర్హులైన వారంతా రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి

పీఎం స్వనిధి 2.0 'లోక కళ్యాణ్ మేళా' పై అవగాహన

విశాలాంధ్ర-పలాస: అర్హులైన వారు రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్ వెంక ట్రావు అన్నారు. శనివారం పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ మెప్మా కార్యాలయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన పీఎం స్వనిధి 2.0 'లోక కళ్యాణ్ మేళా' పథకం పై సిటీ మిషన్ మేనేజర్ మోహన్ అధ్యక్షతన జరిగిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి విక్రయదారులు, చిన్న వ్యాపారులు పీఎం స్వనిధి 2.0 ద్వారా మూడవ విడత వరకు రుణ సౌకర్యం పొందవచ్చని తెలిపారు. మొదటి విడతలో రూ. 15,000, రెండవ విడతలో రూ. 25,000, మూడవ విడతలో రూ.50,000 వరకు రుణాలు అందజేయనున్నట్లు వివరించారు. ఇప్పటి వరకు రుణాలు పొందని అర్హులైన లబ్ధిదారులు మేప్మా కార్యా లయంలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. బ్యాంకులు అర్హులైన వారికి వెంటనే రుణాలు మంజూ రు చేయాలని సూచించారు. ఇండియన్ బ్యాంక్ మేనేజర్ ఎ.శ్రీకాంత్ మాట్లాడుతూ, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, సురక్ష భీమా యోజన వంటి ఇన్సూరెన్స్ పథకాలలో వీధి వ్యాపారులు తప్పక భాగ స్వాము లు కావాలని పేర్కొన్నారు. సిటీ మిషన్ మేనేజర్ మోహన్ రావు మాట్లాడుతూ వీధి వ్యాపారులు డిజిటల్ లావా దేవీలను (యూపీఐ) ప్రోత్సహించాలని సూచించారు. ఇలా చేస్తే క్యాష్‌బ్యాక్ లాంటి ప్రయోజనాలు కూడా లభించనున్నాయని చెప్పారు. ప్రతి చిరు వ్యాపారి పీఎం స్వనిది పథకంలో పేరు నమోదు చేసుకోవాలనీ, పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వెండింగ్ జోన్లలో వ్యాపారం చేయాలని సూచించారు. పీఎం స్వనిది 2.0 లో పలాస - కాశీబుగ్గ లో సుమారు 1500 రుణాలు మంజూరు చేయనున్నామని ఈ అవకాశంను వీధి వ్యాపా రస్తులు సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. మెప్మా జిల్లా అధికారి ఎల్‌హెచ్ కిషోర్ మాట్లాడుతూ, రుణదారులు బ్యాంకుల ద్వారా రుణం పొందడం వలన వడ్డీ వ్యాపారులపై ఆధార పడకుండా, ప్రభుత్వ రాయితీలను పొందే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిటీ మిషన్ మేనేజర్ మోహన్‌రావు, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ శ్రీరాములు, యూపీఐ మేనేజర్ ధనుంజయ్, మెప్మాసిబ్బంది ఆర్పీలు టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులు వీధివ్యాపారులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందించి పిల్లలు, గర్భిణీలను ఆరోగ్యవంతంగాచూడాలి :సీడీపీఓ

విశాలాంధ్ర-జలుమూరు: గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడి కేంద్రాల ద్వారా పిల్లలకు బాలింతలకు గర్భిణులకు మంచి పౌష్టికాహారం అందించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలని సార్వకోట ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని సిహెచ్ వంశీ ప్రియ అన్నారు. జలుమూరు మండలం కరవంజ గ్రామంలో శనివారం జరిగిన నారీ స్వశక్తి అభియాన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనేక గ్రామాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ ప్రాజెక్టును నడిపిస్తున్నాయని దీనికి ప్రజలు ప్రజాప్రతినిధులు సహకారం అవసరమని అ న్నారు తన దృష్టికి తేవాలని ఆమె అన్నారు. ఆమెతో పాటు పర్యవేక్షణ అధికారులు సీతారత్నం, స్థానిక సర్పంచి జుత్తు నేతాజీ, స్థానిక నేతలు సిబ్బంది పాల్గొన్నారు.

రహదారులపైనే వాహనాలు పార్కింగ్

పోలీసులు వదిలేసిన ట్రాఫిక్ నిబంధనలు

విశాలాంధ్ర-టెక్కలి: మండల కేంద్రంలోని స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్, తెంబూరు రోడ్డు జంక్షన్, అంబేద్కర్ జంక్షన్ ఇలా ప్రధాన రహదారులపై దుకాణాల ముందు ఇష్టారాజ్యంగా వాహనాలు పార్కింగ్ దర్శనమిస్తున్నాయి. దీంతో స్థానిక ప్రజలు మరియు ఇతర మండలాల నుంచి వచ్చిన ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన పరిస్థితులు నెలకొంటుందని స్థానికులు వాపోతున్నారు. దుకాణాలు స్థలం కంటే ఎక్కువ ఉండాలని వాహనాలు పార్కింగ్ ఆలోచించకుండా రోడ్లు పైకి అక్రమ నిర్మా ణాలతో విచ్చలవిడిగా వ్యాపారస్తులు తీరు కొనసాగుతుందని అంటున్నారు. పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్, వాహన పత్రాలే, ఫైన్ పైనే దృష్టి తప్ప... ట్రాఫిక్ నిబంధనలు పూర్తిగా గాలికి వదిలేసారని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారుల స్పందించి అక్రమ నిర్మాణాలు పై ఉక్కు పాదం మోపా లని, అక్రమ నిర్మాణాలు తొలగించాలని, పోలీసులు స్పందించి రహదారులపై వాహనాలు పార్కింగ్ మరియు ట్రాఫిక్ సమస్యలపై దృష్టి పెట్టాలని బిజెపి స్వచ్ఛ భారత్ కన్వీనర్ చిట్టి బారీకి లింగరాజు మరియు ఇతర మండలాల ప్రజలు, స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

ఇచ్ఛాపురం సమస్యలు పరిష్కరించండి

శాసనమండలి ఛైర్మన్‌కు ఎమ్మెల్సీ నర్తు రామారావు విజ్ఞప్తి

విశాలాంధ్ర-సోంపేట: ఇచ్ఛాపురం నియోజకవర్గంలో పరిష్కారానికి నోచుకోని అనేక సమస్యలను ఎమ్మె ల్సీ నర్తు రామారావు శనివారం ప్రస్తావించారు. శాసన మండలి సమావేశంలో చైర్మన్ ద్వారా ప్రభుత్వానికి పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. ఈ నియోజకవర్గం సోంపేట మండలం బారువలో 6కోట్ల 60లక్షల రూపాయలతో నిర్మించిన 40 పడకల ఆసుపత్రి దాదాపు 90శాతం పూర్తయ్యిం దని, మిగతా పనులు పూర్తి చేయించి ఆసుపత్రి ప్రారంభిస్తే వేలాది మంది మత్స్యకారులకు ఎంతగానో ఉపయోగపడు తుందని పేర్కొన్నారు. ఆలస్యం చేయడం వలన ఆసుపత్రికి గత ప్రభుత్వం సరఫరా చేసిన వైద్య పరికరాలు తుప్పు పట్టి మూలకు చేరే ప్రమాదం ఉందని గుర్తు చేశారు. ఈ ఆసుపత్రి ద్వారా చుట్టుప్రక్కల నివశిస్తున్న మత్స్యకారులకు మెరుగైన వైద్యాన్ని అందించడంతో పాటు పాత ఆసుపత్రి భవనాల్లో కిడ్నీ రోగుల కోసం దయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఇచ్ఛాపురం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో గల దయాలసిస్ కేంద్రంలో వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం వల్ల అనేక మంది రోగుల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని అన్నారు. సోంపేటలోను ఇదే పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇచ్ఛాపురం దయాలసిస్ కేంద్రంలో జనరేటర్ పని చేయకపోవడం రోగులకు పెద్ద సమస్యగా ఉందని అన్నారు. ఇక్కడ ఆక్సిజన్ ప్లాంట్ పని చేయడం లేదని చైర్మన్ దృష్టికి తీసుకు వెళ్లారు. దీంతో రోగులపై సిలెండర్ల భారం పడుతుందని అన్నారు. ఇటువంటి సమస్యలకు తక్షణం పరిష్కారం చూపించాలని ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని చైర్మన్‌కు వివరించారు.

మృతిచెందిన సీఈఓ దన్నాన రవి కుటుంబానికి సాయం

విశాలాంధ్ర-సోంపేట/ కంచిలి: శ్రీకంచమ్మ తల్లి రైతు ఉత్పత్తి సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా పని చేసిన దన్నాన రవి ఇటీవల మృతి చెందారు. దీంతో ఆ కుటుం బానికి సంఘ పెద్దలు బి.వి.రమణ మూర్తి, వారాహి చైర్మన్ రామకృష్ణమూర్తి, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ అశోక్ కుమార్, రిటైర్డ్ సైంటిస్ట్ జలగం కుమారస్వామి తదితరులు భారతీయ కిసాన్ సంఘ్ హుర్గీ కేం ద్రం ద్వారా మృతుడు రవి భార్య శ్రావణికి 3లక్షల 27వేల రూ పాయలు ఆర్థిక సహాయం అంద జేశారు. చిన్న సేలంద్ర గ్రామానికి వెళ్లి ఈ సహాయం అందించి ఆయన మృతికి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో కంచిలి రైతు ఉత్పత్తి కంపెనీ చైర్మన్ గునిశెట్టి కృష్ణారావు, తెప్పల రవి, కనుగుల సత్యం, జిల్లా ప్రచారక్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రవాసాంధ్రుల కల సాకారమైంది

అమృత్ భారత్ ప్రారంభమైంది..!

విశాలాంధ్ర-పలాస: ప్రభాసాంధ్రులు ఎన్నో ఏళ్లుగా కన్న కలలు నేడు సహనేడు సాకారమైంది. అమృత్ భారత్ రైలును పలాస రైల్వే స్టేషన్‌లో లాంఛనంగా ప్రారంభమైంది. పర్చువల్ విధానం ద్వారా ప్రధానమంత్రి నరేంద్రమోడి బరంపూర్ (ఒడిసా)లో ఈ రైలును శనివారం ప్రారంభించారు. పలాసలో 2.20 గంటలకు రైలుకు స్థానిక నాయకులు, రైల్వే అధికారులు స్వాగతం పలికారు. అనంతరం దీన్ని పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏడీఆర్ఎం ప్రదీప్ కుమార్ బెహరా మాట్లాడుతూ వలస కార్మికులు, సాధారణ ప్రయాణీకులే లక్ష్యంగా అమృత్ భారత్ రైలును ప్రధాన మంత్రి నరేంద్రమోడి, రైల్వేశాఖ మంత్రి అశ్వనివైష్ణవ్ రూపొందిం చారన్నారు. బరంపూర్తో పాటు ఉత్తరాంధ్ర జిల్లాలో అనేక మంది పేద, మధ్య తరగతి ప్రజలు సూరత్ వంటి దూర ప్రాంతాలకు ఉపా ధి కోసం వలసలు వెళ్తుంటారని, అటువంటి వారు అధిక మొత్తంలో టిక్కెట్ తీసుకొని సుఖ ప్రయాణం చేయాలేకపోతున్నారని, దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేకంగా రూపొందించిన అమృత్ భారత్ రైలు వేయడం జరిగిందన్నారు. తక్కువ ధర టిక్కెట్ తో సుఖ ప్రయాణం చేసేందుకు వీలవుతుందని రైలులో కల్పిస్తున్న సౌకర్యాలను ఆయన వివరించారు. 22 భోగీలు ఉండే ఈ రైలులో అధికంగా స్లీపర్ కోచ్‌లు ఎక్కువగా ఉంటాయని, అందులో ఆధునిక సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు, ఎఎంసి చైర్మన్ మల్లా శ్రీనివాసరావులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సాధారణ ప్రయాణీకులకు కూడా ఆధునిక వసతులతో ఉన్న అమృత్ భారత్ రైలు ప్రవేశపెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. అంతకు ముందు ప్రధాని నరేంద్రమోడి సందేశాన్ని వీడియో చిత్రాలు ప్రదర్శించారు. అదేవిధంగా రైలు ప్రారంభ దృశ్యాలు లైవ్‌లో ప్రదర్శించారు. అంతకు ముందు కళాకారులు సాంస్కృ తిక ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో డివిజనల్ పర్సనల్ అధికారి పికె.బెహరా, డివిజన్ సిగ్నల్, టెలికామ్ ఇంజనీరింగ్ అధికారి బికె.జెనా, అసి స్టెంట్ సెక్యూరిటీ కమాండెంట్ ఎస్. సంజయ్, డీసీఎం రమాకాం తారార్, డీఈఈ కె.శ్రీను, ఎడీఈ ఆర్కె ఖాత్రా, కూటమి నాయకులు లొడగల కామేశ్వరరావుయాదవ్, పీరుకట్ల విఠల్, గాలి కృష్ణారావు, టంకాల రవిశంకర్ గుప్తా, సప్ప నవీన్, గురిటి సూర్యనారాయణ, జోగ మల్లి, దడియాల నర్సింహులు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కొర్రాయి బాలకృష్ణ యాదవ్, రామా నందస్వామి, పి.వైకుంఠరావు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుపై ప్రజలకు అవగాహన కలిగించాలి - ఎంపీడీవో

విశాలాంధ్ర-కవిటి: కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన జీఎస్టీ తగ్గింపు పై గ్రామాలలో ప్రజలకు అవగాహన కలిగించాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బందిపై ఉందని ఎంపీడీవో ఎల్.త్రినాథ్ అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన కవిటి-3 సచివాలయంను సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్యంపై పంచాయతీ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, సిబ్బంది ప్రజ లకు అందుబాటులో ఉంటూ క్లోరినేషన్, శానిటేష న్,ఓడీఎఫ్పై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరా రు. ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బరంపురం నుంచి విశాఖ ట్రైన్ ఇకపై ప్రతీ రోజు

విశాలాంధ్ర-కవిటి: బరంపురం నుంచి విశాఖ పట్టణం వెళ్లే పాసింజర్ ట్రైన్ ఇకపై ప్రతీ రోజు నడుస్తుందని జెడ్ఆర్యుసిసి మెంబరు శ్రీనివాస రౌళ్లో తెలిపారు.గత నెల రోజులుగా నాన్ ఇంటర్ లోకింగ్ పనులు వలన వారానికి మూడు రోజులు మాత్రమే వచ్చేదని, ప్రస్తుతం పనులు పూర్తి కావడంతో ప్రతీ రోజు నడుస్తుందని తెలిపారు. ఇది ఇచ్ఛాపురం, సోంపేట,పలాస పరిసర గ్రామాల వారికి ఎంతో ఉప యోగ పడుతుందని అన్నారు.అలాగే బరంపురం నుంచి ఉదన్ (సూరత్) మధ్య ప్రయాణించే అమృతభారత్ రైలు ప్రారంభోత్సవంను పలాస రైల్వే స్టేషన్లో జెడ్ఆర్యుసిసి మెంబరు శ్రీనివాస రౌళ్లో ముఖ్య అతి థిగా పాల్గొని ప్రారంభించారు. ఈ రైలు వలన ఇచ్ఛా పురం పలాస నియోజకవర్గలలో ఉండే కార్మిక సోదరులకు, గుజరాత్,అహ్మదాబాద్, భిలాయ్,రాయపూర్లో పని చేస్తున్న కార్మిక సోదరులకు తక్కువ ఖర్చుతో రాకపోకలు చేయటానికి సౌకర్యంగా ఉంటుందని తెలిపారు.

గడ్డి మందు తాగి వ్యక్తి మృతి

విశాలాంధ్ర- నరసన్నపేట: మండలంలోని కంబకా య గ్రామానికి చెందిన కెల్ల రాజా రావు(34) గడ్డి మందు తాగి మృ తి చెందాడు. పో లీ సులు తెలిపిన వివరాలు మేరకు సరుబుజ్జిలి మండలం, చిగురు వలస గ్రామానికి చెందిన మృతుడు, రాజారావు, కంబకాయ గ్రామానికి చెందిన రామలక్ష్మిని వివాహం చేసుకున్న తర్వాత అత్తవారింటికి ఇల్లరికం వచ్చారని, వీరికి ఇద్దరు కుమారులైన జితేంద్ర, జయరాజులు న్నారని తెలి పారు. అయితే కుటుంబ బాధ్యత మరిచి తిరుగుతున్న మృతుడు, రాజారావు తరచూ భార్యతో గొడవలు పడేవాడని అన్నారు. ఈ నెల 22వ తేదీన మృతుడు భవానీ మాల వేసారని, 26వ తేదీ ఉదయం 7.30గంటల సమయంలో ఇంట్లో మృతు డు రాజారావుకు, రామలక్ష్మిలకు ఘర్షణ జరిగిందని, ఈ విషయంలో భార్య, రామలక్ష్మి మందలించగా, మనస్థాపం చెంది, సాయంత్రం 7గంటలకు చనిపోవాలని గ్రామంలో ఉన్న గెడ్డ వద్ద గడ్డి మందు త్రాగాడని తెలిపారు. విషయం తెలుసుకున్న కుటుం బ సభ్యులు నరసన్నపేటలోని ప్రభుత్వాసు పత్రిలో జాయిన్ చేశారు. మెరుగైన చికిత్స కోసం శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించగా, నేడు ఉదయం 5.08 గంటలకు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారన్నారు. మృతుడు భార్య, రామలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్.ఐ, సిహెచ్.దుర్గాప్రసాద్, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

తరాలుగా నివాసముంటున్న వారికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలి

అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: శ్రీకాకుళం నగర పరిధిలోని 15 కాలనీలకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ అసెంబ్లీలో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజును కోరారు. తరతరాలుగా నివసిస్తూ హౌస్ టాక్స్, వాటర్ టాక్స్, కరెంట్ బిల్లులు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నా, ఇప్పటి వరకు పౌరులకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్ల ఇంటి మీద రుణం పొందలేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన వివరించారు. ఈ సర్టిఫికెట్లు ఇవ్వడం వల్ల ప్రభుత్వానికి ఎలాంటి అదనపు భారం ఉండదని, రెవెన్యూమంత్రి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చౌదరి సత్యనారాయణ కాలనీ, నీలమ్మ కాలనీ, బర్మాకాలనీ, బాయమ్మతోట, పెద్దరెల్లివీధి, పీఎన్ కాలనీ, నారాయణతిరుమల ప్రాంతం, దమ్మలవీధి, మంగువారితోట, సీపన్నాయుడుపేట, భైరవానిపేటతో పాటు మరో కొన్ని కాలనీలు ఈ సమస్యను ఎదుర్కొంటున్నాయని ఆయన గుర్తు చేశారు. అదే విధంగా, సిక్స్ స్టెప్స్ వేలిడేషన్ విధానాన్ని సవరించాలని ఎమ్మెల్యే శంకర్ వినతి చేశారు. సంక్షేమ పథకాలకు అర్హులైన వారు కూడా ఈ పద్ధతి వల్ల నష్టపోతున్నారని, గత ప్రభుత్వం అర్హుల సంఖ్యను తగ్గించడానికే ఈ విధానం ప్రవేశపెట్టిందని విమర్శించారు. సవరించినట్లయితే ప్రస్తుత ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని చెప్పారు. ఇక, బ్రహ్మగుండం చెరువు వివాదంపై కూడా ఆయన సభలో గళమెత్తారు. గార మండలం అంపోలులో రైతు భరోసా కేంద్రం నిర్మాణంపై కోర్టు ఆదేశాలు వచ్చినప్పటికీ, వాస్తవానికి సర్వే నెంబరు 534/1లో 16 ఎకరాల భూభాగం లో చెరువు అసలే లేదని, స్వాతంత్ర్యానికి ముం దే ఆ స్థలంలో ఆర్అండ్‌బి రోడ్డు, పాఠశాల, హెల్త్ సెంటర్, కల్చరల్ వేదిక వంటి ప్రభుత్వ భవనాలు ఉన్నాయని గుర్తుచేశారు. అక్కడ ఇప్పటికే 300 కుటుంబాలు ఇళ్లు నిర్మించుకుని ఉంటే ఇప్పుడు కూల్చివేయమనే కోర్టు ఆదేశాల వల్ల ప్రజలు రోడ్డున పడతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై గతంలోనే రెవెన్యూమంత్రికి వినతిపత్రం అందజేశామని, ఇప్పుడు డిప్యూటీ స్పీకర్ ద్వారా మళ్లీ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తున్నామని గొండు శంకర్ స్పష్టం చేశారు. ప్రజల ప్రయోజనాలను కాపాడేలా తక్షణ చర్యలు తీసు కోవాలని ఆయన అసెంబ్లీ వేదికగా విజ్ఞప్తి చేశారు.

వ్యాపారస్తులు వాలంటీర్‌గా ముందుకు రావాలి

షాపుల వద్ద ధరలతో ఉండే బ్యానర్ డిసిప్లే చేయాలి

జిఎస్టీ డిప్యూటీ కమిషనర్ జిఎస్టీ నోడల్ ఆఫీసర్ స్వప్న దేవి

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ధరలు తగ్గించేందుకు వ్యాపారస్తులు వాలంటీర్ గా ముందుకు రావాలని జీఎస్టీ డిప్యూటీ కమిషనర్, సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ నోడల్ అధికారి స్వప్న దేవి వ్యాపారస్తులను కోరారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ లో జీఎస్టీ ధరల తగ్గింపు పై వ్యాపారస్తులతో శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యవసర వస్తువులు, ఎలక్ట్రానిక్స్, మెడికల్, ఆటోమొబైల్స్, వ్యవసా యానికి సంబంధించి యంత్రాలు, ఎరువులు, ఎంఎస్ఎంఈలు, ప్యాకింగ్ మెటీరియల్, హెల్త్ ఇన్సూరెన్స్, తదితరమైనవి తగ్గడం వలన 8 వేల కోట్ల రూపాయలు ప్రజలకు మిగులుతుందన్నారు. ప్రజల వద్ద డబ్బులు ఉంటే మరింత వ్యాపారాలు జరుగుటకు అవకాశం ఉంటుందన్నారు. ధరలు తగ్గినపుడు మరిన్ని వస్తువులు కొనుగోలుకు అవకాశం ఉంటుందన్నారు. విదేశీ వస్తువుల మీద ఆధారపడకుండా స్వదేశీ వస్తువులను వినియోగించుకోవచ్చని వివరించారు. ప్రజలను అవగాహన పరచడానికి షాపుల వద్ద పాత ధరలు, కొత్త ధరల రేట్లు ప్రదర్శించే బ్యానర్లను డిసిప్లే చేయాలన్నారు. ధరల తగ్గింపుకు ఎవరూ బలవంతం చేయని, ధరల తగ్గింపుకు వాలంటీర్ గా వ్యాపారస్తులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం నుండి ఇంటింటికీ సచివాలయం ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాలు వెళ్లి ప్రజలకు వివరిస్తారని చెప్పారు. వ్యాపారస్తులు అందరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ నెల 22వ తేదీన షెడ్యూల్ ప్రారంభమైనదని, 25 నుంచి 29 వరకు జరిగే సేవింగ్స్ పై ఇంటింటికి వెళ్లి చెప్పడం, సెప్టెంబర్30 నుండి అక్టోబరు 6 వరకు వ్యవసాయం, ఇతర వృత్తులు, అక్టోబరు 7 నుండి 13 వరకు విద్య, లైఫ్, హెల్త్ ఇన్సూరెన్స్, ఎలక్ట్రానిక్స్, తదితరమైనవి, అక్టోబర్ 14 నుండి 18 వరకు టూరిజం, సేవా రంగం, రెన్యూబుల్ ఎనర్జీ, ఆటో మొబైల్స్, తదితరమైనవి, అక్టోబరు 19న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో దీపావళి వేడుకలతో ఒక గొప్ప ముగింపు కార్యక్రమం జరుగుతుందని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను వివరించారు. వ్యాపారస్తులకు ఉన్న అనుమానాలను జీఎస్టీ నోడల్ అధికారిని అడుగగా వ్యాపారస్తులకు ఉన్న అనుమానాలను ఆమె నివృత్తి చేశారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ జీఎస్టీ అధికారి చంద్రకళ, కాశీబుగ్గ, నరసన్నపేట, ఆమదాలవలస అసిస్టెంట్ జీఎస్టీ అధికారులు, బంగారం వ్యాపారస్తులు, రైస్ మిల్లర్స్, హోటళ్లు, కిరాణా, ఆటోమొబైల్స్, సిమెంటు, తదితరమైన వ్యాపారస్తులు పాల్గొన్నారు.

ప్రీస్కూల్ మెటీరియల్‌పై కార్యకర్తలకు అవగాహన

విశాలాంధ్ర-టెక్కలి: అంగన్వాడీ కార్యకర్తలకు తప్పనిసరిగా ప్రీస్కూల్ మెటీరియల్ పై అవగాహన కలిగి ఉండాలని శిశు సంక్షేమ అధికారిని విద్య శతపతి అన్నారు. మండలంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న టెక్కలి సెక్టార్ టు మరియు దిమ్మిడి జ్వాల సెక్టర్ కు సంబంధించిన అంగన్వాడీ కార్యకర్తలకు ప్రీస్కూల్ మెటీరియల్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో అంగన్వాడి కేంద్రాలలో అందుబాటులో ఉన్న వస్తువులైన అక్షరం మాట్స్, కథల పుస్తకాలు, ఫ్లాష్‌కార్డులు, బొమ్మలు, బంకమట్టి, రంగులు, చాక్లెట్‌లు మొదలైనవాటిని ఎలా ఉపయోగిం చాలో నేర్పించాలని సూచించారు. ఈ మెటీరియల్స్ సహాయంతో పిల్లలలో అభ్యాసాన్ని ఆసక్తికరంగా, ఇంటరాక్టివ్‌గా మార్చవచ్చని వివరించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో ప్రతి నెలలో లబ్ధిదా రులకు మొదటి శుక్రవారం బాల సంజీవని కిట్టు మరియు పౌష్టిక ఆహారం అందజేయాలని, కేంద్రాలలో ఆది తీవ్ర లోపల పోషణతో బాధపడుతూ బరువు తక్కువ ఎత్తు ఎక్కువ లాంటి పిల్లలను గుర్తించి వారిని ఎన్ఆర్సి కి సిఫారిస్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంధ్య, జలజాక్షి, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలి

- కాలువపై ఆక్రమణలు తొలగించాలి
- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: వర్షపు నీరు నగర వీధుల్లో నిలిచిపోకుండా కాలువల్లో ఎటువంటి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పష్టం చేశారు. శనివారం ఆయన పట్టణంలోని సెవన్ రోడ్ జంక్షన్, పాత బ్రిడ్జి, ముత్యాలమ్మ మార్కెట్, సత్యానగర్ ప్రాంతాల్లో స్వయంగా పర్యటించి రహదారులు, కాలువల పరిస్థితిని సమీక్షించారు. పాత బ్రిడ్జి నుండి ఆర్ అండ్ బి రహదారిని పరిశీలించిన కలెక్టర్ వర్షపు నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గమనించి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ కాలువలపై ఎక్కడైనా నిర్మాణాలు చేసి ఆటంకాలు కలిగిస్తే వాటిని తొలగించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో రోడ్ల ఇరువైపులా కాలువలను పునరుద్ధరిస్తూ వర్షపు నీరు ఎటువంటి అడ్డంకులు లేకుండా నదిలోకి చేరేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పట్టణంలో నీటి నిల్వ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేలా అధికారులు సమన్వయం చేసుకుని పని చేయాలని ఆయన ఆదేశించారు. ఈ తనిఖీలో మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, సహాయ ప్రణాళికాధికారులు వెంకటేశ్వరరావు, జానకి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ సుధీర్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

హరే కృష్ణ సేవ భావంతో ప్రజలు మెలగాలి

విశాలాంధ్ర-రణస్థలం: మండలంలో కోస్తా సమీపం జాతీయ రహదారి కానుకను ఉన్న ఎస్‌కెవిఎల్ఎం గోసేవ ఆశ్రమం లో శనివారం శ్రీ ప్రహ్లాద వరద నరసింహస్వామి వారికి నూతనంగా తొమ్మిది పండగలతో చేయించబడిన ఆది శేషుడిని స్వామి వారికి విశేష అలంకరణగా చేయటం జరిగింది. దగదగాయమానంగా స్వామి వారు నేత్ర పర్వం కావించేలా అతి సౌందర్య రూపంతో దర్శనం ఇచ్చారు. అలాగే ఆశ్రమంలో ప్రతీ నెల ఆఖరి శనివారం శ్రీ నరసింహ స్వామి యజ్ఞం జరుగుతు వస్తుంది దానిలో భాగంగా నిన్న శనివారం కూడా శ్రీ నరసింహ స్వామి వారి యాగం కన్నుల పండగగా జరిగింది. అందులో అనేక మంది భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.